# ఐదు జిల్లాలకు అడిషనల్ కలెక్టర్లు..

- ములుగుకు శ్రీజ, హనుమకొండకు రాధిక గుప్తా, జనగామకు పింకేశ్, మహబూబాబాద్‌కు వత్సల్, భూపాలపల్లికి కదిరావన్
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్




శ్రీజ, రాధిక గుప్తా

ములుగు,డిసెంబర్15(నమస్తేతెలంగాణ): వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఐదు జిల్లాలకు నూతన అడిషనల్ కలెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2021 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారులను హనుమకొండ, ములుగు, జనగామ, మహబూబాబాద్ జిల్లాలకు, 2020 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిని జయశంకర్‌భూపాలపల్లి జిల్లాకు నియమించారు. హనుమకొండ అడిషనల్ కలెక్టర్‌గా రాధిక గుప్తా, ములుగుకు  శ్రీజ, జనగామకు పర్మార్ పింకేశ్‌కుమార్ లలిత్‌కుమార్, మహబూబాబాద్‌కు లెనిన్ వత్సల్ తొప్పో, జయశంకర్ భూపాలపల్లికి పి. కదిరావన్‌లకు పోస్టింగ్‌లు ఇచ్చారు. వీరంతా త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు.





పింకేశ్‌కుమార్, వత్సల్, కదిరావన్

# నగల కోసం ప్రాణం తీశారు

- కాజీపేటలో వృద్ధురాలి హత్య
- ఉదయం మిస్సింగ్.. అర్ధరాత్రి శవంగా ప్రత్యక్షం
- ఒంటిపై బంగారం అపహరణ
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు

కాజీపేట, డిసెంబర్ 15 : ఒంటిపై ఉన్న నగల కోసం గుర్తుతెలియని వ్యక్తులు ఓ వృద్ధురాలని హత్య చేశారు. ఈ ఘటన కాజీపేట 62వ డివిజన్‌లోని రహమత్‌నగర్‌లో గురువారం అర్ధరాత్రి జరిగింది. కుటుంబ సభ్యులు , కాలనీ వాసులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రహమత్ నగర్‌కు చెందిన కన్నె విజయ(68)కు ఒక్క కొడుకు, నలుగురు కుమారైలు. అందరికీ పెళ్లిళ్లు అయిపోయాయి. ఐదేళ్ల క్రితం ఆమె భర్త భద్రయ్య చనిపోయాడు. అప్పటి నుంచి కుమారుడు వీర అశోక్‌తోనే ఉంటూ చిన్న వడ్డీ వ్యాపారం చేసుకుంటోంది. అయితే, గురువారం ఉదయం విజయ ఇంట్లో టిఫిన్ చేసి ఇంటి సమీపంలోని పలువురు మహిళలతో మాట్లాడి బయటికి వెళ్లింది. సాయంత్రం అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో కోడలు భర్తకు ఫోన్ చేసి చెప్పింది. కొడుకు వీర అశోక్ ఇంటికి వచ్చి చుట్టు పక్కల వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో  రాత్రి పదిన్నర గంటల సమయంలో స్థానికులతో కలిసి కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అయితే, అర్ధరాత్రి రెండు గంటల తర్వాత విజయ ఇంటి సమీపంలో కుక్కలు మొరగడంతో ఆమె కోడలు బయటికి వచ్చి చూసింది. ఇంటి సమీపంలో కొంత దూరంలో అత్త విజయ అర్ధనగ్నంగా శవంగా కనిపించింది. వెంటనే ఆమె భర్తకు చెప్పడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు మృతదేహాన్ని చూసి, పోలీసులకు సమాచారం అందించారు. సిబ్బందితో సంఘటనా స్థలానికి సీఐ సార్ల రాజు చేరుకుని విజయ మృతదేహాన్ని పరిశీలించారు. విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపారు.  ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కన్నె విజయను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అపహరించుకుని పోయి బలమైన వస్తువుతో తలపై కొట్టడంతో మరణించినట్లు తెలిపారు. ఆమె ఒంటిపై ఉన్న దాదాపు రెండున్నర తులాల బంగారు ఆభరణాలను(చైన్, కమ్మలు, మాటీలు, ఉంగరాలు) అపహరించుకు పోయారని తెలిపారు. మరో ప్రాంతంలో హత్య చేసి, ఆమె ఇంటి సమీపంలో అర్ధరాత్రి పడేశారని చెప్పారు. పోలీస్ అధికారుల ఆదేశాలతో డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్స్ బృందాలను తెప్పించామన్నారు. మృతురాలు విజయ కుమారుడు కన్నె వీర అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, పోస్ట్‌మార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు వివరించారు. వృద్ధురాలిని హత్య చేసి, దొంగతనానికి పాల్పడిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సీఐ తెలిపారు. సంఘటనా స్థలాన్ని కాజీపేట, సీసీఎస్, క్రైం ఏసీపీలు డేవిడ్‌రాజ్, కిరణ్‌కుమార్, మల్లయ్య తదితరులు సందర్శించారు.



కన్నె విజయ(ఫైల్)

# కేయూ వీసీ, రిజిస్ట్రార్‌పై హైకోర్టులో ఫిర్యాదు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 15 : కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు నిబంధనలకు విరుద్ధంగా అక్రమమార్గంలో సీనియర్ ప్రొఫెసర్లుగా ఉద్యోగోన్నతి పొందారని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్స్(అకుట్) కార్యదర్శి డాక్టర్ మామిడాల ఇస్తారి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ విషయం అన్ని యూనివర్సిటీల్లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. గత ఏడాది నవంబర్‌లో అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, సీనియర్ ప్రొఫెసర్ ఉద్యోగోన్నతి పొందేందుకు వేర్వేరుగా సర్క్యులర్లు జారీ చేయగా టీచర్లు దరఖాస్తులు సమర్పించారు. అందులో వీసీ, రిజిస్ట్రార్ కూడా సీనియర్ ప్రొఫెసర్ ఉద్యోగోన్నతి కోసం దరఖాస్తు సమర్పించారు. వీరిలో కొందరికి మాత్రమే కాల్ లెటర్లు పంపి ఇంటర్వ్యూలు నిర్వహించారు.  2010 బ్యాచ్‌లో ఉద్యోగం పొందిన టీచర్లలో కొందరికి కాల్‌లెటర్లు పంపకపోవడంతో అకుట్ బాధ్యులు అప్పట్లో కేయూ అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. అయినా వారు స్పందించలేదు. ప్రొఫెసర్ పదోన్నతి కోసం 16 మందికి, సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతి కోసం ఆరుగురికి మాత్రమే కాల్ లెటర్లు పంపి డిసెంబర్ 19, 20 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. 16 మందిలో 14 మందికి ప్రొఫెసర్‌గా, ఆరుగురిలో ఐదుగురికి సీనియర్ ప్రొఫెసర్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ డిసెంబర్ 28 రాత్రి 11 గంటలకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో అదే రోజు రాత్రి ఉద్యోగోన్నతి పొందిన వారు జాయినింగ్ రిపోర్టు ఇచ్చారు. అయితే, అన్ని అర్హతలు ఉన్న తనతోపాటు అకుట్ అధ్యక్షుడు ప్రొఫెసర్ తౌటం శ్రీనివాస్‌కు వ్యక్తిగత కక్షలతో ఉద్యోగోన్నతి నిలిపివేసి అక్రమమార్గంలో వీసీ, రిజిస్ట్రార్లు ఉద్యోగోన్నతి పొందారని అకుట్ కార్యదర్శి మామిడాల ఇస్తారి హైకోర్టును ఆశ్రయించారు. వీరు రిటైర్మెంట్‌లోపే ఉద్యోగోన్నతి పొందాలనే దురుద్దేశంతో ఇలా చేశారని హైకోర్టులో సమర్పించిన అఫిడవిట్‌లో  ఇస్తారి పేర్కొన్నారు.

# అక్షర చిట్‌ఫండ్ కార్యాలయం ఎదుట బాధితుల ధర్నా

సుబేదారి, డిసెంబర్ 15 : నక్కలగుట్టలోని అక్షర చిట్‌ఫండ్ ప్రధాన కార్యాలయం ఎదుట శుక్రవారం చిట్టి బాధితులు అధిక సంఖ్యలో తరలివచ్చి ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ బ్రాంచ్‌లకు చెందిన బాధితులు కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. చిట్టి డబ్బులు ఇవ్వకుండా నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటున్నారని బాధితులు మండిపడ్డారు. బాధితుల ఆందోళనతో కార్యాలయ సిబ్బంది బయటి వచ్చి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఇప్పటికే చాలా సార్లు డబ్బులు చెల్లిస్తామని చెప్పి తిప్పించుకున్నారని, ఇలా ఎన్ని సార్లు మోసం చేస్తారని, చిట్‌ఫండ్ యజమానిని పిలిపించాలని బాధితులు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై సుమన్ అక్కడికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పినా బాధితులు వినలేదు. సీపీతో మాట్లాడించాలని డిమాండ్ చేశారు. దీంతో ఎస్సై ఫోన్ ద్వారా ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడి విషయం చెప్పారు. అనంతరం సీపీని కలిపిస్తామని ఎస్సై హామీ ఇవ్వడంతో బాధితులు మధ్యాహ్నం 3 గంటలకు ఆందోళన విరమించారు. రాష్ట్రంలోని సూర్యాపేట, ఖమ్మం, కొత్తగూడెం, భువనగిరి, మంచిర్యాల, కరీంనగర్, ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బాధితులు తరలివచ్చారు.



ఆందోళన చేస్తున్న బాధితులు

## 18నెలల నుంచి తిరుగుతున్న

నేను అక్షర చిట్‌ఫండ్ సంస్థ యాదగిరి గుట్ట బ్రాంచ్‌లో రూ.5లక్షల చిట్ వేశా. 35 నెలలు కట్టి, చిట్టి లిఫ్ట్ చేశా. నాకు రూ.3.50లక్షలు రావాలి, 18 నెలల క్రితం చెక్కు ఇచ్చారు. డ్రా చేయడానికి బ్యాంకుకు వెళ్లితే అక్షర చిట్ ఫండ్ చిట్ డబ్బులు కోసం బ్యాంకుకు రావొద్దని, ఆ సంస్థకు సంబంధించిన డబ్బులు తమ వద్ద లేవని బ్యాంకు అధికారులు చెప్పారు. నక్కలగుట్టలోని చిట్‌ఫండ్  ప్రధాన కార్యాలయానికి వచ్చి అడిగితే వాయిదాలు పెడుతున్నారు. ఇప్పటికి 18 నెలలు అవుతోంది.  పోలీసు అధికారులు మా బాధ చూసి డబ్బులు ఇప్పించాలి.



– కెలపు వెంకటేశ్, యాదగిరిగుట్ట



అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ బాధ్యులు

# భద్రకాళీని దర్శించుకున్న ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

వరంగల్,డిసెంబర్ 15 : నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ అమ్మవారిని ఎన్పీడీసీఎల్ సీఎండీ కే వరుణ్‌రెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం ఆలయానికి వచ్చిన ఆయనకు అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం మహామండపంలో ఆశీర్వదించి, అమ్మవారి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. ఈవో శేషుభారతి, అర్చకుడు శేషు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.

**కలెక్టర్, సీపీని కలిసిన నూతన సీఎండీ**

హనుమకొండ/సుబేదారి : టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీగా నియమితులైన కే వరుణ్ రెడ్డి శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝాను మర్యాద పూర్వకంగా కలిశారు. బాలసముద్రంలోని మున్సిపల్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌ను, కమిషరేట్‌లో సీపీని కలిసి పూలమొక్క అందజేశారు.

# తుఫాన్‌తో పంట నష్టపోయానని..

- అప్పులు తీర్చలేక గడ్డి మందు తాగినరైతు
- చికిత్స పొందుతూ మృతి

మంగపేట డిసెంబర్15: ఇటీవల వచ్చిన తు ఫాను ప్రభావంతో తన మిర్చి తోట దెబ్బతినగా, పంట పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు మీద పడతాయని ఆందోళనకు లోనైన ఓ రైతు గడ్డి మందు తాగి మృతి చెందిన ఘటన మండలంలోని తిమ్మంపేటలో జరిగింది. కుటుంబ సభ్యులు, సహచర రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు పోకల పుల్లయ్య(50) మల్లూరు అత్త చెరువు సమీపంలో తన కున్న మూడున్నర ఎకరాల పొలంలో ఈ ఏడాది మిరప తోట సాగు చేశాడు. అయితే, ఇటీవల తుఫాను కారణంగా మిరప చెట్లన్నీ చనిపోయాయి. ఈక్రమంలో ఆందోళనకు లోనైన పుల్లయ్య పంట పెట్టు బడి కోసం తీసుకొచ్చిన అప్పులు తీర్చలేనేమో నన్న భయంతో ఈ నెల 14న తన పొలం వల్ల గడ్డి మందు తాగి  పడిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు వైద్యం కోసం హుటాహుటిన హనుమకొండలోని ఓ ప్రైవేటు దవాఖానకు తర లించారు. పుల్లయ్యకు చికిత్స అందిస్తుండగా పరి స్థితి విషమించి శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. మృ తుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ మృతి

కరీమాబాద్, డిసెంబర్ 15 : రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ మరణించాడు. పోలీసులు కథనం ప్రకారం.. మామునూరు సమీపంలో శుక్రవారం రాత్రి ఆర్టీసీ బస్సు, ఆటో ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ మరణించాడు. మృతుడు పంథినికి చెందిన బండి అనిల్(35)గా గుర్తించారు. మామునూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**




★మాస్టర్ ఫుట్‌వేర్, మండిబజార్, వరంగల్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. వెంటనే సంప్ర: M. అస్లాం, సెల్: 9700909950
NTW-321591

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

**CHANGE OF NAME**

I, **MUJJIGA VEERA LAXMI** (New Name), previously called **MUJIGA VEERA LAXMI** (Old Name), and R/o. H.No. 24-4-247, Shastri Nagar, Durga Kazipet, Kazipet Mandal, Hanumakonda District - 506004, T.S., India. and solemnly declare. both are same.

**CHANGE OF NAME**

I, **KOMRE RAGHUPATHI** (New Name), previously called **KUMURELI RAGHUPATHI** (Old Name), and R/o. H.No. 4-142/4, Nainpaka Village, Chityala Mandal, Jayashankar Bhupalpally Dist.- 506356, T.S., India. and solemnly declare. both are same.

**కమర్షియల్ బిల్డింగ్ లీజు/ రెంటు**



★హన్మకొండ-కరీంనగర్‌కు వెళ్లే మేన్‌రోడ్డుకు, చింతగట్టు R.T.O & O.R.R. కు దగ్గర 33x110 (3600 Sft.) ఓపెన్ కమర్షియల్ బిల్డింగ్ షోరూంలకు (2&4) Any కమర్షియల్ (గ్లాస్‌మార్ట్స్, షైవుడ్స్, రెస్టారెంట్స్, హాస్పిటల్స్‌కు అనుకూలం) గలది. Lease/ Rent కు ఇవ్వబడును. Cont. 9866324417.
NTW-321477

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565